విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.

తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 315 | శుక్రవారం 20-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## నవీన్‌మిట్టల్ ప్రాసిక్యూషన్‌కు అనుమతివ్వండి

### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్:** హైదరాబాద్ కలెక్టర్ హోదాలో గుడిమల్కాపూర్ నానల్‌నగర్‌లోని సర్వే నెంబర్ 284/6లో 5,262 చదరపు గజాల స్థలానికి అక్రమంగా ఎన్‌వోసీ ఇచ్చి.. దాన్ని కబ్జా చేసి ఇతర నిందితులతో కలిసి అద్దెకు ఇచ్చుకున్నారనే ఆరోపణలపై ఐఏఎస్ నవీన్‌మిట్టల్‌కు వ్యతిరేకంగా హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగి అయిన నవీన్‌మిట్టల్ ప్రాసిక్యూషన్‌కు సీఆర్పీసీ సెక్షన్ 197 ప్రకారం ప్రభుత్వ ముందస్తు అనుమతి ఇచ్చేలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేయాలని కోరుతూ శాంతి అగర్వాల్ (84) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం.. ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతి ఇచ్చే అంశంపై వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీ (సీఎస్), ఐఏఎస్ నవీన్‌మిట్టల్ తదితరులకు నోటీసులు ఇచ్చింది.మరోవైపుఅక్రమ ఎన్‌వోసీ వ్యవహారంలోనే నవీన్ మిట్టల్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ దిగువ కోర్టులో శాంతి అగర్వాల్ ఫిర్యాదు చేశారు.

## ఇంగ్లిష్ మాట్లాడేవారు సిగ్గుపడే రోజొస్తుంది

### స్థానిక భాషలతోనే భారతీయ సంస్కృతికి గుర్తింపు

### ఆంగ్లం.. వలసవాద బానిసత్వానికి చిహ్నం

### కొన్నాళ్లకు ప్రజలే తిరస్కరిస్తారు: అమిత్‌షా



న్యూఢిల్లీ, జూన్ 19: ఆంగ్ల భాష మాట్లాడేవారు సిగ్గుపడే రోజు వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఆ భాష వలసవాద బానిసత్వానికి చిహ్నమని తెలిపారు. కొన్నాళ్లకు ప్రజలే దానిని తిరస్కరిస్తారని కూడా వ్యాఖ్యానించారు. స్థానిక భాషలతోనే భారతీయ సంస్కృతి, వారసత్వాలకు గుర్తింపు అని.. విదేశీ భాషల స్థానాన్ని అవి ఆక్రమించాలని ఆకాంక్షించారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని, నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)లో త్రిభాషా సూత్రాన్ని (స్థానిక భాష, ఆంగ్లం, హిందీ) తమిళనాడులోని డీఎంకే సహా కొన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. గురువారం ఢిల్లీలో ఐఏఎస్ అధికారి అశుతోష్ అగ్నిహోత్రి రచించిన 'మై బూంద్ హూ.. ఖుద్ సాగర్ హూ(నేను నీటి బిందువునే కాదు.. సముద్రాన్ని కూడా)' అనే పుస్తకాన్ని అమిత్‌షా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్థానిక భారతీయ భాషలు దేశం గుర్తింపునకు కీలకమన్నారు. ఆంగ్లం మాట్లాడేవారు త్వరలోనే సిగ్గుపడే పరిస్థితి వస్తుందని.. అలాంటి సమాజం రావడం ఎంతో దూరంలో లేదని తెలిపారు. ఆంగ్లం వలసవాద బానిసత్వానికి చిహ్నమని ప్రపంచవ్యాప్తంగా అందరూ భావించి దానిని తిరస్కరిస్తారని జోస్యం చెప్పారు. మన దేశాన్ని, సంస్కృతిని, చరిత్రను, మతాన్ని అర్థం చేసుకోవడానికి ఏ విదేశీ భాషా చాలదన్నారు. అసమగ్ర విదేశీ భాషలతో 'సంపూర్ణ భారతం' అనే భావనను ఊహించలేమని ఆయన చెప్పారు.

# బనకచర్లను అడ్డుకోండి..



### తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఆ ప్రాజెక్టు ప్రతిపాదన

### రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడం.. అవసరమైతే సుప్రీం కోర్టుకు

### జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ స్పష్టీకరణ

### అతి త్వరలో అపెక్స్ కౌన్సిల్ భేటీ.. పాటిల్ హామీ ఇచ్చారన్న ఉత్తమ్

**న్యూఢిల్లీ, జూన్ 19:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్టును తిరస్కరించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ – 1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం – 2014కు విరుద్ధంగా ఏపీ సర్కారు వ్యవహరిస్తోందని తెలిపారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీతోపాటు ఇతర ఉన్నతాధికారులతో రేవంత్, ఉత్తమ్ గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక, పర్యావరణ శాఖలు వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని చెప్పారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని, కానీ, జీడబ్ల్యూడీటీ – 1980లో వరద, మిగులు జలాల ప్రస్తావనే లేదని వివరించారు. పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా కొత్తగా ప్రాజెక్టును కట్టాలనుకుంటే తొలుత ఆ నదీ యాజమాన్య బోర్డు, సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని, కానీ, ఏపీ వీటన్నింటినీ ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఏ నిబంధనలూ పాటించకుండా.. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టు చేపడుతున్నామని చెప్పడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ వివరించారు. పోలవరం డిజైన్లను మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పట్టించుకోకుండా పనులు కొనసాగిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేశారు.

## ప్రేమ పేరుతో నమ్మించి..

### ఆపై వీడియో తీసి..



**బెంగళూరు :** డబ్బుల కోసం అతడామెను వేధించటం మొదలెట్టాడు. డబ్బులు ఇవ్వకపోతే వీడియో బయటపెడతానని బెదిరించాడు. దీంతో ఆమె 25 గ్రాముల బంగారం, లక్ష రూపాయల నగదు ఇచ్చింది. ఈ మధ్య కాలంలో ప్రేమ పేరుతో మోసాలు ఎక్కువయి పోయాయి. తాజాగా, ఓ యువకుడు ప్రేమ పేరుతో మహిళను లొంగదీసు కున్నాడు. ఆమెతో ఏకాంతంగా ఉన్నపుడు వీడియో సైతం తీశాడు. తర్వాతి నుంచి డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేయటం మొదలెట్టాడు. ఈ సంఘటన బెంగళూరులో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ భర్తతో వివాదాల కారణంగా విడాకులు తీసుకుంది. 2019లో బెంగళూరులోని కడుగొడికి వచ్చి స్థిరపడింది. సంవత్సరం క్రితం డిజిటల్ సర్వీసెస్ సెంటర్‌లో రిసెప్షనిస్ట్‌గా జాయిన్ అయింది. శ్రీనివాస్ అనే వ్యక్తి దాన్ని నిర్వహిస్తున్నాడు. ఆ మహిళకు, శ్రీనివాస్‌కు మధ్య స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కాస్తా కొన్ని రోజులకు ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలోనే ఆమెను పెళ్లి చేసుకుంటానని శ్రీనివాస్ మాటిచ్చాడు. ఆమె అతడి మాటలు నమ్మింది. ఇద్దరూ గత కొన్ని నెలల నుంచి ఒకే ఇంట్లో సహజీవనం చేస్తున్నారు. మహిళతో ఏకాంతంగా గడిపినపుడు శ్రీనివాస్ వీడియో తీశాడు. తర్వాతి నుంచి అసలు కథ మొదలైంది. డబ్బుల కోసం అతడామెను వేధించటం మొదలెట్టాడు.

# భీకర యుద్ధం

### ఇజ్రాయెల్ ఆస్పత్రి, స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంపై ఇరాన్ క్షిపణులు







- టెల్‌అవీవ్ శివార్లలో నష్టం.. ఒక్కరోజే 200 మందికి పైగా క్షతగాత్రులు
- ఇరాన్‌లోని అరాక్ భారజల ప్లాంట్‌పై ఇజ్రాయెల్ దాడులు
- నటాంజ్ అణుకేంద్రంపైనా.. ఇరాన్ క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌పై సైబర్ దాడి
- రూ. 785 కోట్లను కొల్లగొట్టిన ఇజ్రాయెల్ హ్యాకర్లు
- మిల్లీమీటర్ దూరంలో అణు విధ్వంసం.. రష్యా హెచ్చరిక
- ఇరాన్ దాడి భయంతో పశ్చిమాసియాలో అమెరికా వెనక్కి: రాయిటర్స్

**టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూఢిల్లీ, జూన్ 19:** ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం భీకరంగా మారుతోంది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం కడపటి వార్తలందేవరకు ఇరు దేశాల్లో యుద్ధ నష్టాలతో బీభత్సం కనిపించింది. ఇజ్రాయెల్‌లోని మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా ఇరాన్.. అణు కార్యక్రమాలు, క్షిపణి యూనిట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ పరస్పరం క్షిపణి దాడులు జరిపాయి. ఇరాన్ జరిపిన దాడుల్లో ఇజ్రాయెల్‌లోని బీర్షెబాలో ఉన్న అతిపెద్ద(వెయ్యి పడకలు) ఆస్పత్రి సోరొకా దెబ్బతింది. బుధవారం ఈ ఆస్పత్రిలోని ఒక భాగం(సర్జికల్ బ్లాక్)లో ఉన్న రోగులను ఇజ్రాయెల్ ప్రభుత్వం వేరే బ్లాకుకు తరలించింది. సరిగ్గా ఖాళీ చేసిన బ్లాక్‌పై ఇరాన్ క్షిపణులు పడ్డట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) వెల్లడించింది. ఈ ఆస్పత్రిలో 45 మంది గాయాలపాలవ్వగా.. వేర్వేరు ప్రాంతాల్లో గురువారం జరిగిన దాడుల్లో క్షతగాత్రుల సంఖ్య 200లకు పైగా ఉన్నట్లు వివరించింది. ఆస్పత్రి సమీపంలోని ఓ పాఠశాల, టెల్‌అవీవ్‌లోని ఇజ్రాయెల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంపైనా ఇరాన్ దాడులు జరిగాయి. జనావాసాలను ఇరాన్ టార్గెట్‌గా చేసుకోవడంతో.. ఇజ్రాయెల్ ప్రతిదాడి చేపట్టింది. అరాక్ భారజల రియాక్టర్ ప్రాంగణంలో పనిచేసే కార్మికులు, పరిసరాల్లో ఉండే పౌరులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటూ పర్షియా భాషలో ఐడీఎఫ్ హెచ్చరికలు జారీ చేసింది. గంట తర్వాత ఇజ్రాయెల్ వైమానికదళం భారజల రియాక్టర్‌పై విరుచుకుపడింది.

#### టెల్‌అవీవ్‌కు భారీ నష్టం

బుధవారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ జరిపిన క్షిపణిదాడుల్లో టెల్‌అవీవ్‌కు భారీ నష్టం జరిగింది. "గురువారం ఉదయం వరకు ఇరాన్ 30 బాలిస్టిక్ క్షిపణులు, 17 యూఏవీలను ప్రయోగించింది. వాటిల్లో ఒక క్షిపణి క్లస్టర్‌బాంబులను జారవిడిచింది. టెల్‌అవీవ్‌లోని జనావాసాలనే ఇరాన్ టార్గెట్‌గా చేసుకుంటోంది. ఈ భూమ్మీద బతకడానికి ఖమేనీ ఏమాత్రం అర్హుడు కాదు" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ వ్యాఖ్యానించారు. జనావాసాలు, ఆస్పత్రులను టార్గెట్‌గా చేసుకుంటూ.. ఇరాన్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందంటూ మండిపడ్డారు. ఇరాన్ క్షిపణులు గుష్‌డాన్, నెగెవ్, రామత్‌గాన్, హోలోన్, టెల్‌అవీవ్ ప్రాంతాలను తాకినట్లు ఐడీఎఫ్ తెలిపింది. "సోరొకా ఆస్పత్రి, స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాలకు భారీ నష్టం సంభవించింది. టెల్‌అవీవ్, రామత్‌గన్, హోలోన్‌లో జనావాసాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 5 వేల మంది నిరాశ్రయులయ్యారు. క్షతగాత్రుల సంఖ్య 650కి పెరిగింది" అని వివరించింది.

#### టెహ్రాన్‌పై భీకర దాడులు

యుద్ధం ఏడోరోజైన గురువారం ఇరాన్‌లో అరాక్‌లోని భారజల రియాక్టర్ కేంద్రాన్ని, మధ్య, పశ్చిమ టెహ్రాన్‌లలోని ఆయుధ డిపోలు, క్షిపణి లాంచర్లు, ఇతర సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. కరాజ్‌లో వైమానిక స్థావరాలపైనా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఇక ఇజ్రాయెల్ అనుకూల హ్యాకర్ల బృందం 'ప్రిడేటరీ స్పారో' ఇరాన్‌లోని అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్ 'నోబిటెక్స్'పై పంజా విసిరి.. రూ.785 కోట్లను కొల్లగొట్టింది. కాగా ఇరాన్‌లో 639 మంది మరణించారని, 1,329 మంది క్షతగాత్రులయ్యారని మానవ హక్కుల సంఘాలు వెల్లడించాయి. ఇరాన్‌లో మూడో రోజూ ఇంటర్నెట్ పనిచేయలేదు. యుద్ధాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టులు సైతం వెబ్ ఎడిషన్లకు అప్‌డేట్స్ ఇవ్వలేకపోయారని తెలుస్తోంది.

## 4 రోజులు.. రూ.6,405 కోట్లు!

### 62.47 లక్షల మంది రైతులకు నగదు బదిలీ పూర్తి

### శరవేగంగా రైతుభరోసా చెల్లింపులు



**హైదరాబాద్, జూన్ 19:** రైతువేదికల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రైతు భరోసా చెల్లింపులు చేస్తోంది. 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినమేరకు ఆర్థిక శాఖ వాయువేగంతో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది. నాలుగు రోజుల్లోనే 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,405 కోట్లు జమచేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గురువారం నాటికి ఐదెకరాల వరకు భూములున్న రైతులకు రైతుభరోసా పంపిణీ చేశారు. కోటిన్నర ఎకరాలకు ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించేందుకు రూ.9 వేల కోట్ల నిధులు అవసరం. జూన్‌లో రైతుభరోసా కోసం ప్రభుత్వం నిధుల సమీకరణ మొదలు పెట్టింది. రిజర్వుబ్యాంకు నుంచి కొంత అప్పుతోపాటు ఇతరత్రా ఆదాయ వనరుల ద్వారా నిధులు సమకూర్చుకుంది. ఈనెల 16నఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమ వేదిక నుంచి వానా కాలం రైతుభరోసా చెల్లింపు ప్రక్రియను ప్రారంభించారు.తొలి రోజు రెండెకరాల వరకు, రెండో రోజు మూడెకరాల వరకు, మూడో రోజు నాలుగెకరాల వరకు, నాలుగో రోజు ఐదెకరాల వరకున్న రైతులకు రైతుభరోసా చెల్లింపులు పూర్తిచేశారు. ఇప్పటివరకు 62.47 లక్షల మంది రైతులకు రూ.6,405 కోట్లు చెల్లించినట్లు వ్యవసాయ శాఖ గురువారం వెల్లడించింది. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా... కోటి ఎకరాల పైచిలుకు విస్తీర్ణానికి చెల్లింపులు పూర్తయ్యాయి. మరో 50 లక్షల ఎకరాలకు ఐదారు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ప్రభుత్వం ఈసారి ఎలాంటి పరిమితులు విధించడంలేదు. సాగు భూముల జాబితాలోని మొత్తం విస్తీర్ణానికి రైతుభరోసా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అదునుచూసి ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తుం డటంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నట్లు వ్యవసాయశాఖ తెలిపింది. రికార్డుస్థాయిలో రైతుల ఖాతాల్లో నిధులు జమచేస్తున్నట్లు పేర్కొంది. కాగా ఎలాం టి పరిమితులు విధించ కుండా రైతులందరికి రైతుభరోసా చెల్లిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పెట్టుబడి సాయా న్ని రైతులు వానాకాలం పంటల సాగు ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు.

# గార్ల పెద్ద చెరువు శిఖం భూములకు శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేశ్వరరావు



**తొవ్వ, గార్ల జూన్ 19**

గార్ల పెద్ద చెరువులో శిఖం భూములు కబ్జాకు గురి కాకుండ శాశ్వతంగా ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరావు డిమాండ్ చేశారు.మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరావు మాట్లాడుతూ గార్ల మండల పరిధిలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్దచెరువు లో 766 సర్వే నెంబరు లో ఉన్న వందలాది ఎకరాల భూమిని కొందరు కబ్జా దారులు ఆక్రమించుకుని నిబంధనలకు విరుద్ధంగా బావులు తీసి,విద్యుత్ మోటార్ లు ఏర్పాటు చేసుకొని చెరువు నీటిని వాడుకోవడం వలన ఆయకట్టు రైతుల భూములకు సాగునీరు అందని దుస్థితి దాపురించిందని ఉన్నతాధికారుల కు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న నామ మాత్రపు సర్వే లు చేసి చేతులు దులుపుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు. స్దానిక ఎంపి బలరాం నాయక్,ఎమ్మెల్యే కోరం కనకయ్య లు ప్రత్యేక చొరవ తీసుకుని శిఖం భూములను కబ్జా నుండి కాపాడి, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, రైతు లు జి.వీరభద్రం, ఎ.శ్రీను పాల్గొన్నారు.

# రామన్నపేట ను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

## కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలంగాణ ఉద్యమకారులు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట : తొవ్వ ప్రతినిధి :జూన్ 19**

1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట 2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహా నుభావులు ప్రాతినిధ్యం వహి ంచారు .రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు. ఇదే నియోజకవర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్, నారాయ ణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన



శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అందుకు అనుగుణంగా రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటిం చాలని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నదని కామ్రేడ్ రెబ్బాస్ రాములు తెలిపారు.

# రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జననేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :జూన్ 19**

లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని గురువారం రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్ రామన్నపేట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు మరియు పెన్నులు స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పలకలు పంపిణీ చేసి, పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం



జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందం ర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధులని కొనియాడారు. ఇందిరమ్మ ఆశయాలు, రాజీవ్ గాంధీ కలలు సాకారం చేయడం రాహుల్ గాంధీ గారితోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగు రఘుమారెడ్డి విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షులు దామనూరి పృథ్వీ, నకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, రామన్నపేట మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ, కందగట్ల రాహుల్, యువజన కాంగ్రెస్ మాజీ మండలధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, గురుకు శివ, మహమ్మద్ జానీ, సబ్బు రాజు, బుర్రి సతీష్, కళ్లెం ధర్మనందన్, సుర్వి నవీన్, పల్లెర్ల రవీందర్ రెడ్డి, సింగరాజు యశ్వంత్, లెంకల ఉమేష్, లెంకల కోటి, సుర్వి మచ్చగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు

**తొవ్వ, కేసముద్రం, జూన్ 19:**కేసముద్రం మున్సిపాలిటీ అంబేద్కర్ సెంటర్ నందు మండలానికి చెందిన 13,620 మంది రైతులకు 11 కోట్ల 83 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పాలాబి షేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ తో పాటు రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అలాగే సన్న రకం ధాన్యానికి 500 బోనస్, రైతు భరోసా అందించి రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు.ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కు, ఎంపీ పొరిక బలరాం నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,ట్రా న్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మాజీ ఎంపీపీ భూక్యా మల్సూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్,వసంత రావు, ఎండీ ఆయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు,మాజీ సర్పంచ్ వెంకన్న ,మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, నూకల వెంకటేశ్వర్లు, నేరేటి కొమరయ్య ,గండి శ్రీనివాస్, సమ సుధాకర్, పోలేపల్లి వెంకట్ రెడ్డి,బలు,ఎండీ తాజోద్దీన్,రషీద్ ఖాన్, ఎండీ నవాజ్,తరాల సుధాకర్,బోడవిక్కి,శేఖర్ రెడ్డి,



ఎలందర్ ,బాల ,హనుమ ,బాధ్య ,శ్రీనివాస్, యాకాంతచారి ,పరకాల కుమార్,ముజ్జు షేక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట అఖిల్,సామల నరసయ్య, వేం అజిత్ రెడ్డి, నియోజవర్గ ఉపాధ్యక్షుడు హరి కృష్ణ,మండల ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్,సుందర్ వెంకన్న ,మామిడిచెట్టు మల్లయ్య, తోట సుధాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ మరమ్మతు చేయడంలో చోద్యం చూస్తున్న అధికారులు

## రైతు మద్దెల ఉపేందర్ గౌడ్



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 19**

మండలంలోని కాచికల్ గ్రామంలో త్రాగునీరు సరఫరా చేసే పైపులైన్ లీకేజీ వల్ల తన పంట పొలం నష్టపోతున్నానని, పలుమార్లు అధికారులకు చెప్పిన చోద్యం చూస్తూ ఉన్నారని స్థానిక రైతు మద్దెల ఉపేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో పైప్ లైన్ లీకేజీ తో నష్టపోతున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పంట పొలాల మీదుగా గ్రామంలోకి త్రాగునీరుకు పైప్ లైన్ నిర్మాణం చేశారని గత రెండు సంవత్సరాలుగా పైప్ లైన్ లీకేజీ తో పంట సాగు చేయలేకపోతున్నానని ఆయన కన్నీటి పర్యంతమ య్యారు. ఎన్నో మార్లు గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు పాటు కారోబార్ తదితర సిబ్బందికి విన్నవించానని పట్టించుకోకపోవడంతో పంట సాగు చేసే సమయంలో ట్రాక్టర్లు రావడానికి భయపడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించాలని, అదేవిధంగా మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడంపై అవగాహన సదస్సు



**నల్గొండ జిల్లా:తోవ్వ ప్రతినిధి : జూన్ 19**

నల్గొండ జిల్లాలోని భైరవుని బండ జిల్లా పరిషత్పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నివారించడం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చెత్తను కాల్చడం ఆరోగ్యానికి హానికరమని అందుకే ప్రభుత్వం దానిని నిషేధించిందని అన్నారు. నైట్రోజన్ ఆక్సైడ్ల ఓజోన్ పొరకు హాని కలిగిస్తాయని, కార్బన్ మోనాక్సైడ్ భూమిని వేడెక్కిస్తుందని ,సూక్ష్మ ధూళికణాలు ఊపిరితిత్తులలో చేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా వాహనాలకి సరైన సమయంలో సర్వీసింగ్, మరమ్మత్తులు చేయించాలని, నడక ఆరోగ్యానికి మంచిదని తక్కువ దూరాలకు నడిచి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాల్లో మూసేసిన గిరిజన పాఠశాలలను తెరిపించాలి

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## బిసాయి కుమార్, సూర్య ప్రకాష్



**తొవ్వ,గార్ల జూన్ 19**

గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే పాఠశాలను మూసివేశారని,తక్షణం మూసేసిన పాఠశాలను తెరిపించాలని డి ఎస్ ఎఫ్ ఐ నాయకులు సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు డిమాండ్ చేశారు. డి ఎస్ ఎఫ్ ఐ కొత్తగూడ మండల ఇంచార్జి దేవేందర్ ఆధ్వర్యంలో ఎ టీ డి ఓ భాస్కర్ కి వినతి పత్రం అందజేశారు.పోస్ట్ మెట్రిక్ బాయ్స్ కళాశాల హాస్టల్ కు 50 లక్షలు కాకుండా కోటి రూపాయలు నిధులు కేటాయించి సరిపడా గదులు నిర్మించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల నాయకులు వీరేష్,తిరుపతి,చరణ్, విజయ్, వినయ్, తరుణ్, సురేష్,నితిన్,అంజి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు రాక అప్పులతో ఇబ్బందులు పడుతున్న అర్చకులు

## ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చేయాలి

## రాష్ట్ర అర్చక సంఘం ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ,

**కురవి జూన్ 19 ( తొవ్వ న్యూస్ )**



తెలంగాణ రాష్ట్రంలో దేవదాయ శాఖ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు రెండు మాసాల నుంచి వేతనాలు రాక అవస్థలు పడుతున్నారని రాష్ట్ర అర్చక సంఘం ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డివిఆర్ శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి స్వామి అమ్మవార్లన దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రెండు మాసాల నుంచి వేతనాలు రాక అర్చకుల కుటుంబాలు మనోవేదనకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే అర్చకుల వేతనాలు వేయాలని కోరారు. 577 జీవోను అమలు చేస్తూ ఒకే శాఖ ఒకే వేతనం విధానాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రాష్ట్రంలో దేవాలయాల్లో స్వామివారికి నివేదించే ధూపం వల్ల అర్చకుల ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని ప్రధాన దేవాలయాల్లో ధూపం వేసినప్పుడు పొగ బయటకు వెళ్లేందుకు ఎగ్జాక్షన్ ఫ్యాన్లు అమర్చాలని ఆయన దేవదాయ శాఖను కోరారు. అర్చకులు ఆలయానికి వచ్చిన భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా భక్తితో వారిని సాదరంగా పూజలు చేసి ఆలయ మీద ప్రేమ అభిమానం కల్పించే విధంగా అర్చకులు ప్రవర్తించాలని సూచించారు. ఆలయాల్లో పనిచేసే అర్చకులు నియమనిష్ఠలతో భక్తిశ్రద్ధలతో ఉండాలని అప్పుడే ఆ భగవంతుడు కూడా అర్చకుల కుటుంబాలను చల్లగా చూస్తాడని అన్నారు. భక్తులు సుదూర ప్రాంతాల నుంచి దేవాలయాలకు భక్తితో వస్తారని వారి పట్ల అప్రవర్తనగా కాకుండా ప్రవర్తనతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కురవి శ్రీవీరభద్రస్వామివారి దేవాలయ అర్చకులు రెడ్యాల శ్రీనివాస్ శర్మ, పెనుగొండ అనిల్. దూసకంటి విజయ్. అభిలాష్ శర్మ, రమేష్, వేదపండితులు బాలకృష్ణశర్మ, శ్రీకాంతాచార్యులు సిబ్బంది జగన్ చారి. సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 11ఏళ్ళ నరేంద్ర మోడీ సుపరిపాలన దేశానికి శ్రీరామరక్ష

**-ముఖ్యఅతిథిలుగా భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి - -రాష్ట్ర నాయకులు యాప సీతయ్య.**




**బయ్యారం,తోవ్వ,జూన్ 19.** బీజేపీ బయ్యారం మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన మోడీ11 ఏళ్ళ పాలన సందర్భంగా సంకల్ప సభ నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ అయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలనలో ప్రపంచంలోనే అతిపెద్ద 4వ ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, కరోనాకాలం నుండి ఉచిత రేషన్ బియ్యం దేశ ప్రజలకు ఇస్తుందని, ఇప్పుడు రానున్న వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారని, దేశంలో పేద ప్రజలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు కట్టించి ఇస్తున్నారని, మన తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య మాట్లాడుతు రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ పథకం ద్వారా సంవత్సరానికి ఆరు వేల రూపాయలు దేశం, దేశ భద్రతకు తోలి ప్రాధాన్యత ఇస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు చేయడం కేవలం మోడీ కే సాధ్యామని అన్నారు.ఆర్టికల్ 370 అలాగే 35ఎ రద్దు చేయడం ద్వారా భారత రాజ్యాంగ వ్యవస్థలో పూర్తిగా భాగమైన జమ్మూ కాశ్మీర్,ట్రిపుల్ తలాక్ రద్దు, పెద్ద నోట్ల రద్దు, మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా ద్వారా దేశంలో సరికొత్త ఇండస్ట్రీపాలసీ తీసుకువచ్చి స్వదేశీ పరిజ్ఞానం తో యుద్ధ విమానాలు, అణు ఉత్పత్తి, ఆయుధాల తయారీ తో దేశానికి శ్రీరామరక్ష గా పరిపాలన సాగిస్తున్నారని, కరోనా వాక్సిన్, అయోధ్య రామ మందిరం, బులెట్ ట్రైన్, వందే భారత్ రైల్లు, పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహకం అందిస్తుంది. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు కాశ్మీర్ పాహల్గామ్ లో భారతీయ హిందువులను మతం అడిగి మరీ చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, నరేంద్ర మోడీ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసి, వందల మంది ఉగ్రవా దులను మట్టుబెట్టారని కేవలం ఒక ఆపరేషన్ సింధూర్ కే భయపడి పాకిస్థాన్ మన దేశ సైనికులతో కాల్పుల విరమణకు సహకరించాలని ప్రాధేయపడిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విమాల్ జైన్, సేతుపతి మురళి, మోకాళ్ళ విస్వేశ్వర రావు,శివకృష్ణ,తుమ్మల శ్రీనివాస్ రావు, నాద్దునూరి మంగమ్మ, వన్నం రామారావు,నంబూరి రామకృష్ణ, విరితోపాటు మండల కమిటీ సభ్యులు, బూత్ అధ్యక్షులు, శక్తి కమిటీ ఇంచార్జ్ లు, ఓబీసీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు గ్రామంలో మంచి నీరు రావడంలేదని మహిళల నిరసన



**బయ్యారం,తోవ్వ,జూన్ 19.** మండలంలోని ఉప్పలపాడు గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీళ్లు రావడంలేదని స్థానికంగా గ్రామపంచాయతీ పరిధిలో సురక్షిత మంచినీరు పైప్ లైన్ ద్వారా నీళ్ళు రాకపోవడంతో మహిళలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ మంచినీళ్లు రాకుంటే ఎవరిని అడగాలని ఎవరిని అడిగినా స్పందించడం లేదని పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకీ వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై అధికారులు,ప్రజాప్రతినిధుల పై మండిపడ్డారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ మంచినీరు ఇప్పించాలని వేడుకున్నారు.

# బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్స్ ప్రారంభం

**-గర్ల్ కు పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో ఉచిత వసతి,భోజన సదుపాయాలు కలవు.**

**-కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు.వార్డెన్ రాజ్యలక్ష్మి.**



**బయ్యారం,తోవ్వ,జూన్ 19.** బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వార్డెన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం మండలంలో క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ క్యాంపెనింగ్ కొరకు అధ్యా పకుల బృందంకొత్తపేట, గంధంపల్లి ,సీతంపేట గ్రామలలో ఈ మధ్య టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులకు,మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరమని మోటివేషన్ చేశారు.ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది.కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంతోష్,కరుణ, బాబూలాల్,రాజు, కుమారస్వామి,గిరి, స్నేహ,సదాశివుడు, సరితా ,రాజేష్, భాస్కర్ రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ క్రీడా పాఠశాలలఎంపికలను ప్రారంభించిన ఎంఈఓ కాలేరు యాదగిరి



**తొవ్వ,కేసముద్రం, జూన్ 19:**తెలంగాణ ప్రభుత్వం క్రీడా పాఠశాలల ఎంపికలను(హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్) గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ నందు మండల ఎంఈఓ కాలేరు యాదగిరి క్రీడ ఎంపికలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే ఫిజికల్ పరీక్షలు తొమ్మిది విభాగంలో నిర్వహిస్తారని ప్రతి విద్యార్థిని, విద్యార్థులు, ఇందులో పాల్గొని ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 24వ తేదీన జిల్లాలో జరిగే ఎంపిక పోటీలకు హాజరు కావాల్సిందిగా సూచించారు. కాగా మండలం నుండి సుమారుగా 26 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్.కొమ్ముూరాజేందర్, కొప్పుల శంకర్, దామల్ల విజయ చందర్, పద్మ, మధు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ప్రయోజనాలు కల్పించడంలో నిర్లక్ష్యం

**కేసముద్రం వ్యవసాయ మార్కెట్ అధికారుల తీరు అసంతృప్తికరం - సిఐటి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**



**తొవ్వ, కేసముద్రం, జూన్ 19:**కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మికుల ను ఉద్దేశించి ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ ఆదాయము సంవత్సరమునకు సుమారు 8 కోట్ల రూపాయలని కానీ కార్మికులకు ఓ నగూరింది ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ మార్కెట్ ప్రధానమంత్రి ఎక్సెన్స్ అవార్డు పొందిన మార్కెట్ అని కార్మికులకు మాత్రం మార్కెట్ అధికారులు మార్కెట్ ఆదాయం నుండి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కట్టడం లోపల నిర్లక్ష్యం చేస్తున్నారని కార్మిక ప్రయోజనాలు పట్టింపు లేనట్టు మార్కెట్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఇది సమంజసం కాదని ఆయన అన్నారు. అదేవిధంగాపాలకులు అసంఘటితరగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఏమి పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోవడం మూలంగా కార్మికులకు వారి యొక్క హక్కులు లేకుండా పోవుచున్నావని నిరంతరం ఎన్నో ప్రమాదాల మధ్య కార్మికులు తమ పనిని చేయుచున్నారని కానీ పాలకులకు మాత్రం కార్మికులైన వీరికి ప్రయోజనాలు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని వీటి సాధన కొరకు ఉద్యమాలే శరణ్యం అని కార్మికులందరూ పోరాటాలకు సంసిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనాటి ఈ సమావేశంలో పాల్గొన్న వారు వేల్పుల వెంకన్న, గుగులోతు రాజు,రమణ బోయిన సురేష్, గద్దల సాలయ్య,బోడ వీరన్న నాయక్, ధారావత్ వీరన్న నాయక్ ,గుగులోతు లక్ష్మణ్,నేరడ వీరస్వామి,అందే భాస్కర, పుల్లన్న,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ నిలిపివేత సరికాదు

**కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్**

**తరుణ్ నాయక్ ఆగ్రహం**



**తొవ్వ, కేసముద్రం ,జూన్ 19:**ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు తరుణ్ నాయక్ మండి పడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి, విద్యార్థుల భవితవ్యాలను తాకట్టు పెడుతోందని రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది.. విద్యార్థులపై విద్యా సంస్థలు ఫీజు కోసం ఒత్తిడి తెస్తుండటంతో, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తరుణ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అనేక మంది విద్యార్థులు తమ చదువును కొనసాగించలేని పరిస్థితిలోకి వెళ్లిపోతున్నారని ఆయన అన్నారు. "తక్ష ణమే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే, రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించనున్నాం" అని తరుణ్ నాయక్ హెచ్చరించారు.

# ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడ్డ నేతలను విస్మరిస్తున్నారని నిలదీత

**అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయలేదని ప్రజల ఆగ్రహం**



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 19** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం కొలువుదీరి 18 నెలలు గడిచిన సందర్భంలో ఇటీవలే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భాగమైన ఇందిరమ్మ గృహ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ గురువారం మండల కేంద్రంలో నీ పలు గ్రామాల్లో పర్యటించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నైనాల గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేత నాయిని శ్రీపాల్ రెడ్డి ని కార్యక్రమానికి ఎందుకు ఆహ్వాని ంచలేదని ఓ కార్యకర్త స్థానిక శాసనసభ్యులు మురళి నాయక్ ను నిలదీశారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు కాకుండా భూస్వామ్య వర్గాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని మండిపడ్డారు. జామా తండాలో ఇందిరమ్మ గృహాలకు అర్హత మాకు లేదా అంటూ మహిళలు అసహనం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల్లో ఇలాగే కొనసాగితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి చవిచూడక తప్పదని హెచ్చరించారు. ఎవరో కొందరు నేతలు చెప్పే మాటలు నమ్మి ప్రజలకు నష్టం చేయవద్దని ఎమ్మెల్యేకు హితవు పలికారు . అంతేకాకుండా కార్యక్రమాలకు వచ్చినప్పుడైనా కార్యకర్తలందరినీ సమాన దృష్టితో చూసే విధంగా ఎమ్మెల్యే చొరవ చూపడం లేదని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తారా! లేదా వదులుకుంటారా? తేల్చాల్సింది ఎమ్మెల్యే

# మెడికల్ ల్యాబ్ టెక్నీషిన్ బోదించుటకు దరఖాస్తుల ఆహ్వానం



**తొవ్వ, నర్సింహులపేట, జూన్. 19** కేజీబీవీ నరసింహుల పేట నందు నూతనంగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించబడినవి. అందులో %మీూ% కోర్స్ ని ప్రారంభించారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (%మీూ% )బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ గా ఒక వేకెన్సీ కొరకు మహబూబాబాద్ జిల్లా లో వున్న మహిళా అభ్యర్థులు నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బొబ్బిలిపాటి రామ్మోహన్రావు తెలిపారు అర్హతలు :పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ జెనెటిక్స్, ఎంబిబిఎస్, పిజిడి క్లినికల్ బయో కెమిస్ట్రీ, ఎండి పాథాలజీ, బిహెచ్ఎంఎస్ మొదలగు అర్హతలు గల మహిళ అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నుండి ఎవరైనా సరే కేజీబీవి నర్సింహులపేట లో ఉన్న ఒక(1) వేకెన్సీ కి శనివారం 21/06/2025 సాయంత్రం నాలుగు గంటల లోపు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గారికి తమ దరఖాస్తు లను అందజేయాలని ప్రకటన ద్వారా తెలిపారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తల్లిలాంటి కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు అన్ని పథకాలు సాధ్యం

## ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ - ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 19**

తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండలం లోని నైనాల, జామ తండా, నల్లగుట్ట తండా, కాచికల్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు అందిస్తున్న ఇందిర మ్మ గృహాల నిర్మాణం కోసం లబ్ధిదారుల గృహాల్లో ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సంద౯్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథ కాన్ని పారదర్శకంగా అందిం చడమే లక్ష్యంగా పనిచేస్తు ందన్నారు. ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేసుకునే లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి చక్కటి గృహాలను నిర్మించుకోవాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు వెళు తుందన్నారు. చేతకాని గత ప్రభుత్వ పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు మాని సలహాలు సూచనలు అందిస్తే బాగుంటుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని స్వయంగా ఎస్ఐబి చీఫ్ విచారణ చేపడుతున్న అధికారులకు చెబుతున్న నేపథ్యంలో బారాసా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నరు. ప్రభుత్వం జవాబుదారితనంగా వ్యవహరిస్తుందని అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నిర్మాణాలు చేసుకుని ఇందిరమ్మ లబ్ధిదారులు బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ చందా నరేష్, ఎంపీడీవో బాలరాజు, ఎంపీ ఓ పద్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ జల్లా వెంకటేష్, జిల్లా నాయకులు పట్నం శెట్టి నాగరాజు, రాస వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, ఆయా గ్రామాల నేతలు అధికారులు తదితరులు ఉన్నారు

# మహిళలు తమ సమస్యలు తెలపడానికి హక్కులను కాపాడుకోవడానికి

**ఎప్పుడైనా 24 గంటలు హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు :**

**జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డా. అర్చన మంజుదార్**

**మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా జాతీయ మహిళా కమిషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది :**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్ గా తీసుకొని మహిళా కమిషన్ న్యాయం చూపుతుంది : ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

తిరుపతి : మహిళల రక్షణ, వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరట్ లోని సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్ పి హర్ష వర్ధన్ రాజు.. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మహిళల భద్రత, వారి హక్కుల ను కాపాడట%శీ% గురించి మాట్లాడుతూ.. మహిళలు రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితులు ఏ సమయంలోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో మహిళలకు సంబంధించిన కేసును పరిష్కరించడానికి ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వరకట్నం, సైబర్ నేరాలు, లైంగిక నేరాలు, ఆర్థిక సమస్యలు వంటి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సంబంధించిన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని త్వరితగతిన వాటిపైన కూడా యాక్షన్ తీసుకొని తొందరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. తిరుపతి జిల్లా కు సంభందించి చాలా కేసు లు వచ్చాయనీ వాటికి కూడా వెంటనే పరిష్కరిస్తాం అని అన్నారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళ ల కు సంభందించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈరోజు జాతీయ మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్ కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకొని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. జిల్లాలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మహిళా కమిషన్ అప్పటికప్పుడే స్పందిస్తుందని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఏ సమయంలో అయినా హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా తెలపవచ్చని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తరపున అడ్మినిస్ట్రేషన్, పోలీస్ శాఖ టేక్ అప్ చేసి విచారణ చేయడం జరుగుతుందని అందరికీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల రక్షణ కోసం, మరియు వారి సమస్యలను చెప్పుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. కమిషన్ ముందే కంటే కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి దృష్టికి వచ్చిన కేసులను విచారణ చేపట్టి వాటిని పరిష్కరించిన యెడల చాలా కేసులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ఇక్కడికి వచ్చిన ప్రతి మహిళ కూడా తమ సమస్యలకు సంభందించిన గ్రీవెన్స్ లను మహిళా కమిషన్ కు తెలుపవచ్చు అని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన ప్రతి సమస్యను పర్సనల్ గా తీసుకొని పరిష్కారం చూపేలా మహిళా కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. కంప్లైంట్ చేసిన వారు మరియు రెస్పాండెన్స్ వారి సమస్యలను నేరుగా తెలుపవచ్చు అన్నారు. జాతీయ కమిషన్, బృందం సమస్యలను విని ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా సమస్యలను పరిష్కరించాలి అనే దిశగా అర్జీలదారులకు పరిష్కారం చూపుతారని అలాగే వారికి తొందరగా న్యాయం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి , చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం,కడప జిల్లాల పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రోఖాయ బేగం మెంబర్, అడ్వకేట్ లు కంచి శ్యామల,కోమలాదేవి శారద, నేశమ చౌదరి, చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి వసంత బాయి, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.




# పదకొండేళ్ల బిజెపి పాలన స్వర్ణయుగం..

**- 2047 కల్లా వికసిత్ భారత్.. - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**జగిత్యాల/పెగడపెల్లి :** పదకొండేళ్ల బిజెపి పాలనలో ప్రజా సంక్షేమం,అభివృద్ధి శరవేగంగా దూసుకుపోతున్నాయని నరేంద్రమోదీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సురక్షితంగా ఉన్నారని అందుకే నరేంద్రమోదీ పదకొండేళ్ల పరిపాలన కాలం స్వర్ణయుగం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ పేర్కొన్నారు.గురువారం పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047కల్లా వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే పదకొండేళ్లలో తెలంగాణాకు కేంద్రం నుండి పదకొండు లక్షల కోట్లు నిధులు మంజూరు అయ్యాయని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకానికి 32,414 కోట్లు వ్యవసాయ రంగ అభివృద్ధికి 1,345 కోట్లు పన్నుల్లో వాటాకు గాను 1,96,420 కోట్లు, సర్వ శిక్ష అభియాన్ కింద 8,114 కోట్లు అంగన్వాడీలకు 9,172 కోట్లు గిరిజన విశ్వవిద్యాలయానికి 980 కోట్లు కంపా పథకానికి 4,018 కోట్లు పెన్షన్ల కోసం 2,078 కోట్లు 14వ ఆర్థిక సంఘం ద్వారా 8,760 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా 10,882 కోట్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 9,597 కోట్లు స్మార్ట్ సిటీస్ కింద 500 కోట్లు అమృత్ పథకం కింద 3,856 కోట్లు ఎన్టీపీసీకి 10,997 కోట్లు విద్యుత్ రంగ బలోపేతానికి 7,086 కోట్లు, సాగునీటి కోసం 2,436 కోట్లు, జాతీయ రహదారులకు 1,58,000 కోట్లు, రైల్వేల అభివృద్ధికి 34,992 కోట్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనకు 2,672 కోట్లు, జలజీవన్ మిషన్ కింద 1,582 కోట్లు, కిసాన్ సమ్మాన్ నిధికి 10,086 కోట్లు, కనీస మద్దతుధర, ధాన్యం సేకరణకి 1,86,640 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం 46,000 కోట్లు రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణ కొరకు 6,500 కోట్లు, వరంగల్, ఆదిలాబాద్ మెడికల్ కాలేజీలకు 240 కోట్లు, ఆయుష్మాన్ భారత్ కోసం 902 కోట్లు, జాతీయ ఆరోగ్య మిషన్ కింద 6,968 కోట్లు, కరోనా వ్యాక్సిన్ కోసం 1,800 కోట్లు, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 4,418 కోట్లు, ప్రధానమంత్రి గరీబు కళ్యాణ్ అన్న యోజన కింద 1,425 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు 20,000 కోట్లు, ముద్ర యోజన పథకానికి 80 వేల కోట్లు, ప్రదానమంత్రి స్వనిదికి 840 కోట్లు ఇలా పదకొండు లక్షల కోట్ల నిధులు తెలంగాణాకు మంజూరు చేస్తే కేంద్రం నుండి నిధులేమి రావడం లేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## త్రాగునీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ మరమ్మతు చేయడంలో చోద్యం చూస్తున్న అధికారులు రైతు మద్దెల ఉపేందర్ గౌడ్



**తొవ్వ, నెల్లికుదురు, జూన్ 19**

మండలంలోని కాచికల్ గ్రామంలో త్రాగునీరు సరఫరా చేసే పైపులైన్ లీకేజీ వల్ల తన పంట పొలం నష్టపోతున్నానని, పలుమార్లు అధికారులకు చెప్పిన చోద్యం చూస్తూ ఉన్నారని స్థానిక రైతు మద్దెల ఉపేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో పైప్ లైన్ లీకేజీ తో నష్టపోతున్న తీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పంట పొలాల మీదుగా గ్రామంలోకి త్రాగునీరుకు పైప్ లైన్ నిర్మాణం చేశారని గత రెండు సంవత్సరాలుగా పైప్ లైన్ లీకేజీ తో పంట సాగు చేయలేకపోతున్నానని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్నో మార్లు గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులు పాటు కారోబార్ తదితర సిబ్బందికి విన్నవించానని పట్టించుకోకపోవడంతో పంట సాగు చేసే సమయంలో ట్రాక్టర్లు రావడానికి భయపడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించాలని, అదేవిధంగా మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా గ్రామ పంచాయితికి రెండు ప్యాన్లు బహూకరణ



**తొవ్వ, కురవి. జూన్ 19**

సీరోలు మండలం కొత్తూరు (సి ) గ్రామం లో తమ తల్లిదండ్రులైన మాచర్ల బచ్చమ్మ రామయ్యల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు మాచర్ల మల్సూరు గ్రామ పంచాయితీ కార్యాలయం కు రెండు ప్యాన్ లు బహూకరించారు.దీంతో మల్సూరు ను పలువురు అభినందించారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్.ఇందిరమ్మ కమిటీ సభ్యులు మలిశెట్టి వేణు.సూడి ఉపేందర్ రెడ్డి.చిప్పరపల్లి వెంకన్న.కొంపెల్లి పూలమ్మ మల్లయ్య.కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి.దయ్యాల బాబు.చిట్టూరి లక్ష్మి నారాయణ.మలిశెట్టి సంపత్.మిర్యాల ఎల్లయ్య. పంచాయతి సిబ్బంది మాచర్ల వెంకన్న .సైదులు వెంకటమ్మ పాల్గొన్నారు..లి

## మంత్రి “పొన్నం”ను కలిసిన మంత్రి”అడ్లూరి”

**జగిత్యాల :** రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఇటీవలే రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ చేపట్టిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం హైదరాబాద్ లోని మంత్రి పొన్నం చాంబర్ లో కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి ఒకరికొకరు పరస్పరం అభినందనలు తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ని అధికార నివాసంలో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ అడ్లూరి లక్ష్మణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## కిల్ సెల్ ఎనీమీయా పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**



**జగిత్యాల :** సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహనా పొందాలని ఆదిశగా మన ప్రయత్నాలు సాగాలని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ కోరారు. గురువారం ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా నివారణ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల గవర్నమెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా జన్యుపరమైన వ్యాధి అని దీనిపైన ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ముందస్తు పరీక్షల ద్వారా గుర్తి%శీ%చి చికిత్స చేయడం అత్యవసరం అని ఆయన తెలిపారు. మామూలుగా ఎర్ర రక్త కణాల జీవితకాలం 100 నుంచి 120 రోజులని కానీ సికిల్ సెల్ ఎనీమియా బాధితులలో ఎర్ర రక్త కణాల ఆకారము కొడవలి లాగా వంపు తిరిగి ఉంటుంది అవి చిన్న రక్తనాళాల గుండా ప్రవహించినప్పుడు ఒత్తిడికి తట్టుకోలేక 10 నుంచి 20 రోజులలో కణాలు చనిపోతాయని తెలిపారు. అందువలన పేషెంట్లకు వారి కుటుంబ సభ్యులకి సంబంధించిన లేదా సేమ్ బ్లడ్ గ్రూప్ కు సంబంధించిన రక్త కణాలను డైరెక్ట్ గా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వంభరలో అదిరిపోయే ఐటమ్ నంబర్?



ఈ ఏడాది రాబోతున్న చిరంజీవి సినిమా 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే దాదాపు షూటింగ్ పూర్తి చేసుకుంది. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. ఇదిలావుంటే.. ఈ సినిమా గురించి ఓ ఆసక్తికరమైన న్యూస్ ఒకటి వెలుగు చూసింది.

కథానుగుణంగానే ఈ సినిమాలో ఐటెం సాంగ్‌ని మేకర్స్ ప్లాన్ చేశారట. నిజానికి ఈ సినిమా సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి కాగా, కేవలం ఈ పాట కోసమే భీమ్స్ సిసిరోలియోని మేకర్స్ రంగంలోకి దింపారట. ప్రస్తుతం భీమ్స్ ఈ పాటను స్వరపరిచే పనిలో ఉన్నారట. ఈ ఐటమ్‌సాంగ్‌లో చిరంజీవితోపాటు నర్తించే అదృష్టాన్ని కన్నడ నటి నిశ్వికా నాయుడు సొంతం చేసుకున్నదని సమాచారం. కన్నడ చిత్రం 'కరటక దమనక'లో ప్రభుదేవతో కలిసి నిశ్వికా నర్తించిన 'హితలకా కరిబయడా మావ..' సాంగ్ తెలుగునాట కూడా ఎంత హిట్ అయ్యిందో తెలిసిందే.ఆ పాటలో ప్రభుదేవాకు ధీటుగా డాన్స్ చేసిన నిశ్వికా.. త్వరలో మెగాస్టార్‌తో కలిసి స్టెప్పులేయనుందని ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో టాక్. యూవీ క్రియేషన్స్ పతాకంపై వి.వంశీకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



## మెగా ఫోన్ పట్టనున్న చందమామ?

నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు. ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.

## ఎవరినీ కించపరచలేదు



'కన్నప్ప' చిత్రంలో బ్రాహ్మణులనుగాని, ఇతర కులాల వారికిగాని కించపరచలేదని చిత్ర రచయితల్లో ఒకరైన ఆకెళ్ల శివప్రసాద్ అన్నారు. మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప' ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని బ్రహ్మానందం, సప్తగిరి పాత్రల పేర్లు తమ వర్గాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని బ్రాహ్మణ సంఘాలు కోర్టుకెక్కాయి. ఈ వివాదంపై రచయిత ఆకెళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని ధూర్జటి రచించిన శ్రీకాళహస్తి మహాత్యం ఆధారంగా తెరకెక్కించాం. ఇందులోని ప్రతి పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ చిత్రాన్ని శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులకు చూపించాం. వారు ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సినిమాను తీశారు. ఏ వర్గం వారిని కించపరిచే ఉద్దేశ్యం చిత్రబృందానికి లేదు. దయచేసి వదంతులను నమ్మొద్దు' అని కోరారు. ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

## ఆదర్శవాది అపూర్వగా..

'వ్యంగ్యంతో కూడిన హృద్యమైన కథ 'ఉప్పుకప్పురంబు'. ఇందులో అపూర్వగా కనిపిస్తా. దృఢనిశ్చయం కలిగిన ఆదర్శవాది అపూర్వ. అయితే.. విషయ పరిజ్ఞానం మాత్రం తక్కువ. భిన్నమైన పాత్ర అన్నమాట. గ్రామీణ సంస్కృతుల నేపథ్యంలో ఈ పాత్ర సాగుతుంది. ఓ గంభీరమైన సమస్యను ప్రజల దృష్టికి తీసుకురావడానికి నా పాత్ర చేసే ప్రయత్నం ఆసక్తికరంగా, మనసుల్ని హత్తుకునేలా ఉంటుంది.' అని కీర్తి సురేశ్ చెప్పారు. ఆమె, సుహాస్ ముఖ్య పాత్రధారులుగా నటించిన వ్యంగ్య హాస్యభరిత చిత్రం 'ఉప్పుకప్పురంబు'. ఐ.వి.శశి దర్శకుడు. రాధిక లావూ నిర్మాత. ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వేదికగా జూలై 4 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో కీర్తి సురేశ్ మాట్లాడారు. ఇందులో తాను చిన్నాగా నటిస్తున్నానని, తాను ఇప్పటివరకూ చేసిన పాత్రలకు భిన్నమైన పాత్ర ఇదని హీరో సుహాస్ తెలిపారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146